

కథ

# సెప్పు కింద పూలు

పాలగిరి విశ్వప్రసా

సేకటి బడే కొద్దీ మాదిగిండ్ల సుట్టూరా ఉండే కంపసెట్లల్లో జీరంగులు ఉసిడ్స కుండా అరుస్పాండయ్.

'ఈళ్ళ బతుకుల్కి ఈ మాత్తరం ఎల్తర సాల్లే' అన్నట్లు, పేరుకేమో కరెం టున్నా బల్బులు మసక మసగ్గామండు తుండయ్.

గుడిసె ముందర కుక్కి నులక మంచంలో కూచ్చొని గుమ్మయ్య బీడీ కాల్చుకుంటండాడు. గుమ్మయ్య కొడుకు సీను గబ్బునూనె బుడ్డి పెట్టుకొని వాకిట్లో సదువు తండాడు.

గుమ్మయ్య బీడి కాల్చడం అయి పోంగానే తుంట నవతల పారెక్కి 'రేయ్! సదివింద్రి సాలు గానీ ఆ బుడ్డార్పి పండుకో, గబ్బు నునెంతా అయిపోజెయ్యక" అంటా మంచంలో నడుం వాల్సినాడు.

ఎంగిలి పళ్ళెంతో బయిటికొచ్చినే అంకమ్మ ఆ మాటినిందేమో!- "ఆc! నువ్ దెచ్చి ఆంచి పెట్నే గబ్బునూనె డమ్ములన్నీ అయిపోజెయ్య లేదులే. నీ కూలి నీ సారాయ్‌కే సాలకున్నే గూడా దరువు కేం తక్కువలే. నువు దెచ్చి పెట్టేదైతే మమ్మల్నొక పాళాన బతక నియ్యక పోదువే" అని మొగున్నొక దులుపు దులిపి, కొడుకు దిక్కు తిరిగి "నువ్ సదూకోరా అబ్బీ" అంటా పళ్ళెంలోని ఎంగిలి నీళ్ళు బాట్లో సల్లి ఇంట్లోకి నడ్సింది.

ఆ మొగుడు మారు మాట్లాల్లె.

తాగినప్పుడో, కోపమొచ్చినప్పుడో తప్పనిచ్చి సాదార్నంగా పెండ్లానికి యెదురు సెప్పేదేం వుండదు. అట్లాంటెప్పుడే అదును జూసి అంకమ్మ పెత్తనం సెలాయిస్తాంటాది.

పళ్ళెమింట్లో బెట్టి, పైకొంగుకు సేతులు తుడ్సుకుంటా వొచ్చి, మంచానికి వల్ల గుడిసె వార అరుగు మింద సతికిలబడింది.

"మూడ్రోజుల్నుంచీ నేన్జెప్పేదేమన్నా నీ తలకాయ కెక్కుంతాదా?"

పెండ్లాం ఏం సెప్పబోతాందో వానికి సగమర్థమయింది. తెలనట్లుగా "ఏమిడ్డి?" అంటా మంచంలో అవతలికి తిరిగినాడు. మంచం కిటకిటలాడింది.

అంకమ్మ తోక తొక్కిన పాములా ఇంతెత్తున మొగుని మిందికి లేసింది.

"ఏమిడ్డేమిడ్డి? మన సీనుగాడు ప్యాట్లో ఆఫీసల్లో సేర్తానంటండాడని ఇప్పటికెన్ని సార్లు సెప్పినా? మళ్ళ ఏమిడ్డంటావ్? ఈ పొద్దు రామనాదమయ వారు గూడా ఇంటికాడికొచ్చి సెప్పపోయినాడు. నీ కొడుకును బాగా సదివియ్. అంత మటుకు సదివేటోళ్ళు మనూరి పిలకాయల్లో ఒక్కరు గూడా లేరన్జెప్పినాడు. నీ కేమో సెప్తాంటే సెవల్లో సింత మాన్లు మొల్చినట్టు సెవుకెక్కిచ్చుకోడంలే. ఇధో, నా మాటిని ఇప్పుడే బోయి పసిడెంటు నడిగి ఒక ఎయి రూపాయలు బాండు రాయిచ్చి తీస్కరాపో. వానికి కొత్త గుడ్డల్కు, బుక్కులకూ, బళ్ళోకి అన్నెట్కూ కావాల. పెసిడెంటింగా పండుకోండడు పో!"

అది సదవడమే గానీ వానికి రొంతన్నా సెవ్వేచ్చ బల్లే. ఉమ్మా సెమ్మా అన్లె.

"ఏం పల్కవ్?" అని అంకమ్మ మొగున్ని ఈప్మింద సెయ్యేసి ఊంచింది. వాడు పాతేసిన కండవ రాయాల కద ల్లేలె.

ఇంతలోకే సీనుగాడు "సదివేదయిపోయింది - బువ పెడ్డురా" అని పిల్చాల్క, అంకమ్మ అరుగు మీంద నుంచి లేసిపోతా "ఇదో నీ మనిసేసర, దున్నపోతు మింద వాన కుర్సినట్టుండక బెరీన కదిలిపో - మళ్ళా ఆయప్ప పండుకుంటాడు" అంటా ఇంట్లోకి బోయింది.

వానికేం పాలుపోలె. 'నిద్దరేల పొద్దున ఈ సుద్దులేందిరా' అన్పిచ్చింది. కొడకల్ను సదివియ్యాలని అందరి కుంటాది. అయితే తీరద్దూ? పోయి రైతల కాడ అప్పుజెయ్ మంటాది. వాళ్ళు అప్పులిచ్చేట్కుండారా! ఇంగా పాత కాలమే అనుకుంటాందిది. కాలం మారిపోయింది. పెద్ద రైతల్కు, కూలోళ్ళకు సమ్మందాలు ల్యాకుండా పోయినయ్. మరీ ముక్కెంగా మాలా మాదిగోళ్ళంటే యిరోదుల్ను సూసినట్టు సూస్చండారు. పని బన్నెప్పుడు తప్ప మిగతాప్పుడు "ఎట్టుండవ్ రా!" అనే పాపాన గూడా బోరు.

తను పిల్లప్పుడైతే రైతులు మాదిగోళ్ళను 'అరేయ్ - తరేయ్' అని పిల్సినా, ఆ పిల్సడంలో బెమ ఉన్నెట్టుండేది. 'ఇంగ రొంత తిన్రా' అని అడిగడిగి పెట్తాంగ్రి. ఇప్పుడా బెమల్లేవు అయితే అది బెమ కాదేమోనని ఆలోసిస్చి ఇప్పుడని పిస్చాది. వాళ్ళిండల్లో ఎద్దులు, ఎనమల మింద సూపిచ్చే బెమే - ఈళ్ళ మిందా సూపిస్చాంగ్రేమో! ఎద్దల్ను, ఎనమల్నూ పన్జేసినన్నాళ్ళు బెమగా సూసుకుంటారు. సెయ్యల్యాక పోయినప్పుడు మాదిగింటికి తోల్తారు.

ఆ కాలంలో మాలా మాదిగోళ్ళు గూడా ఎద్దల మాదిరి పొద్దన్లేసినాల నుంచి సగిర పొద్దాంక ఆడామగా అంతా రైతలిండ్లకాన్నే పడింటాండిరి. పొద్దంతా పన్జేసి ఆ రైతులు బెట్నే సంగటో, కారెమో తెచ్చుకుని తింటాండిరి. అందకయే బెమలు సూపుతాంగ్రేమో!

కాలం మారి, ఈళ్ళలో గూడా రొంత మన్సులమనే గెలివొచ్చాల్క పెద్ద రైతల్కు సేగ లేసింది. సెప్పు కిందుండాల్సినోళ్ళు సేచ్చగా తిర్గబట్టేలక ఈళ్ళ మింద యిరోదం బెంచుకున్నారు. వాళ్ళు ఉత్తపుణ్యానికే యిరోదం పెంచుకున్నేరని ఈళ్ళకు తెలిశాక, ఈళ్ళూ తలకాయలెగరేసి 'మేం పనులు జెయకపోతే మీ కెట్ట జరుగుతాదో సూస్చాంలే' అన్నెట్టు, తిరిగబట్నేరు. ఇప్పుడు ఇద్దరి నడుమ ఇట్లా ముసురు పట్టింది. ముసురు పట్టినట్టు ఎవరూ బయట పడ్డంలే - అంతే. అంతా తెరపగా ఉన్నెట్టే ముసులుకుంటండారు. పనిబన్నెప్పుడేమో 'అబ్బీ, నాయనా!' అని వాళ్ళు పిలుస్చారు. వాళ్ళు పిల్సినప్పుడు ముప్పైఫ బట్టునలబై రూపాయలు గుంజి ఈళ్ళూ పనికి బోతారు.

ఈ మాదిరి కాన్రాని యిరోదం జాస్చెయితాండే కొద్దీ పెద్ద రైతులంతా మాలా మాదిగోళ్ళను కూలికి పిల్చకుండా ఉండడానికి - సెప్పు కింద అన్చి పెట్టడానికి - ఎన్ని దావలుంటే అన్ని దావలూ సూసుకుంటండారు. అన్ని పనల్కు మిసన్లు వొచ్చి పడ్తాండయ్. కర్సు జాస్చెయినా, కావాలని పట్టుదల బట్టి మిసన్లతోనే పనిసేయిచ్చు కొని కూలోళ్ళ కడుపు కొడ్తాండారు. అంతగా యిరోదముంది.

కాపోళ్ళల్లో కూలికి బోయే వాళ్ళున్నెగూడా, కడజాతి కాడి కొచ్చాల్క ఈ కూలికి బోయే సిన్నరైతులు గూడా పెద్దల్తోనే కలుస్చారు. ఎట్టైనా కాపోళ్ళంతా ఒకటే.

మాసిల్లర జాతి నాకొడకల్కే సిగ్గూ శరంలేదు. ఆ మిద్దెంగిటిగాని కొడుకు రొంత సదివి మండలాపీసులో ఉద్దోగం జేస్చాండాడనే మాటేగానీ, సూసిస్చానంటే తన జాతోల్లకు పది పైసాల్చిచ్చే రకంగాదు - మాట సాయం జేసే మడ్సి గాదు. పైగా వానెక్కకు పసిడెంటు పోతండాడని తెల్చి గూడా ఈడు బోయి ఆ పసిడెంటు కాళ్ళనే నాకుతాడు - కుక్క మాదిరి. అంతే ఈ కడజాతి నా కొడకల్కు పదవులొచ్చినా, పోయి ఆ పెద్దనాకొడకల్తో కల్చే వాళ్ళేగానీ తమ జాతోళ్ళ దిక్కు సూన్నన్నా సూడరు. 'థూ! కుక్క జాతి నాకొడుకులు'.

గుమ్మయ్య ఆలోసెన్లు ఆడికి తెంచి మంచంలో లేసి కూచ్చొని కేకరిచ్చి మూసినాడు. ఆ వల్ల ఈ వల్ల ఎతకలాడి బీడి కట్ట తీస్కొని బీడి ముట్టిచ్చినాడు. "రేపు పనికొస్ఫానని సెప్పి, ఈ పొద్దు ముందుగా ఒక ఇరవై ఇయ్యమంటే ఇచ్చేవాడు లేడు. అట్టాడ్డి ఏలకు ఏలు మాదిగోని కెవడిచ్చేది? - ఎరినా కొడుకెవడన్నా ఉంటేనే!" గొణుక్కుంటా గుండెల్నిండా ధమ్ము పీల్సి ఇడ్సినాడు.

'ఆ పసిడెంటు కోకను జూస్ఫే జొళ్ళు కార్సుకుండే రకం. ఆట్టాటి సాట ఆడదాని మొకమన్నా కానొస్ఫే అంతో ఇంతో ,రాల్తాది గానీ, మొగోన్ని నేను బోతే రాలేది బూడ్దే, అనుకుంటాండగనే అంకమ్మ బయిటికొచ్చి "తుమ్మమొద్దాల మంచంలోనే పడింటకుంటే, పోయి రాగూడ్దూ?" అంటా కస్సుమనింది.

"ఏం నువు బోయి అడగ్గూడ్దూ?" వాడు కంపరం జూపిచ్చినాడు.

"నేనడిగినా, నీ మాదిరి నంగిరి దాన్నిగాదు. నీ మొగున్ని రమ్మను అన్నాడు. అందుకే నిన్ను బొమ్మంటాం డేది. ఇప్పుడు పో! బువ్వతిని బయిట కూచ్చోనుంటాడు".

వాని కంపరం కోపానికి తిరుక్కున్నాది. "ఛస్, నీయమ్మ! ఇడ్సిపెట్టేటక లేవే. యియ్యాలప్పుడు ఆయప్ప సుట్టు పదిమంది మనుసులుంటారు. మందిలో ఏమనడుగుతావ్ ? లేడికి లేసిందే పరుగన్నెట్టు, యాళాపాళా ల్యా! పొద్దన్నే బోయి అడుగుతాలే!"

మామూలుగా అయితే వానికోపానికిదేం అదర్దు. అయితే 'పొద్దన్నే పోయి అడుగుతాలే' అనే మాటకు నిమ్మళపడింది.

ఆ వల్ల పంచన నిలెత్తిన మంచం వొంచుతా "పొద్దున్నే నన్నా వూరేగు. రేపేవాన్ని రామునాదమయ్యవారు తోడ్తాప్యాటకు అంపియ్యాల" అంది.

ఆ మాటినేలక, సీను గాడి కండ్లల్లో వెయ్యి క్యాండీల బలుబు మండుతాన్నెట్టయింది. పెపంచం అంతా వాని కనుసన్నల్లో కొచ్చినంత సంబరమయింది. క్యారియరూ, బుక్కుల సిత్తీ తీసికొని ప్యాటకు, బడికి పోతాండే దృశ్యాల్ను వూహించుకుంటా నిద్దరబోడానికని మంచమెక్కినాడు.

* * * * * * * * * *

అంత దూరముండంగనే పసిడెంటు ఇంటి వసారా కానస్ఫాంది. వసారాలో పెద్ద అరుగు మింద ఈచేర్‌లో ఎవరో కూచ్చోండారు. దగ్గరికి పొయ్యే కొద్దీ, ఆ మనిసి పసిడెంటేనని తెలుస్ఫాంది పసిడెంటే - అనుమానమే లేదు - కూచ్చొని కాపీ తాగుతాండాడు.

రోజా పోతాండే ఇండ్లే అయినా గుమ్మయ్యకు బీతుబీతుగా వుంది. అంతే - ఏందైన్నా పనిబడి అడగాలని పొయ్యేటప్పుడు వానికా బీతు ఉండనే ఉంటాది. 'పసిడెంటు ఇంటిక్యాడ ల్యాకుండ, తను అడగాల్సిన పని వాయిదా పట్తే బాగుండు' అనుకుంటా వొచ్చినాడు. అట్టాడ్డి, ఇంటి కాడ అడుగు పెట్తానే పోతరాజు మాదిరి ఆయప్పే కానచ్చాలక వానికి బీతు ఇంగ రోంత జాచ్చెయింది.

సీమలు సస్ఫాయేమో అన్నెట్టు మెల్లెగ నడుస్ఫా - నెత్తి గిరుకుంటా పోయి అరుగానుకొని నిలబన్నాడు. వాని వాలకం - వాని సేటాలు సూస్ఫానే పసిడెంటు కర్తమయింది - ఈనికేందో పనిబడిందని. అందుకే సూసీ సూన్నట్టు సూసి కాపీ వూపుకోడంలో మునిగిపొయ్‌నాడు.


గుమ్మయ్య నంగిరి నంగిరిగా మాటలు మింగుతా " రోంత పనిబడింది బ్బా!"

పసిడెంటు "ఏంపని రా?" అని అడిగినట్టే అడిగి, వానికి సెప్పడానికి సందియ్యకుండా "కల్లంలో కట్టెలుండయ్. ముందు పేళ్ళు సీల్చి రాపో" అన్నాడు.

ఉడుకు మిందనే రొండు సమ్మెట దెబ్బలేచ్చేనే ఇనుము మాటినేది - అని పసిడెంటుకు తెల్సు. అంతసేపు - ఇంతసేపు పనిక్కూడా కూలి యియ్యందే ఎవడూ పల్కడంలే. ఎవడూ ములాజాకు పోడంలే. ఇపుడు సమయానికి వాని పని బడి గుమ్మయ్యగాడొచ్చినాడు.

ఆ వూపునే ఇంట్లోకి సూసి "ఇదో! గుమ్మగాడొచ్చినాడు. వానికి రోంత కాపీబోసి, గొడ్డెలియ్యి. కల్లంలో కట్టెల్ సీల్సొస్ఫాడు".

గుమ్మయ్యకు గుండెల మింద గుండెత్తినట్టయింది. ఇపుడా గుండును దించుకోకుండా లెక్కడగాలంటే, గొంతుకేందోఅడ్డం పన్నెట్లుంది. పోయి



కట్టెలు నీల్సొచ్చాలక బారెడు పొద్దెక్కింది. వానెదృష్టం కొద్దీ పసిడెంటు యాడికీ బోకుండా పశుల కొట్టం కాడ మంచంలో కూచ్చొని పేపరు సదూతాండాడు.

పనిజేసొచ్చిన దైర్యంతో పోయి అయుప్ప మంచం కాడనే కింద కూచ్చున్న్యాడు.

పసిడెంటు పేపర్లోకి మొకం పెట్టి కూచ్చేంటే - గుమ్మయ్య అతని మొకంలోకి సూస్తా గడిపినాడు..

"ఎంత సేపు జూసినా ఇంతే. తనే ఎచ్చరియ్యక తప్పేట్కలేదు. ఏం జేస్తాం? పని మనది" అనుకున్న్యాడేమో! సేతులు పిసుక్కుంటా "ఓ బ్బా! రొంత లెక్కతో పని బడింది బ్బా!" ఎట్నోకట్ట సావుపిల్లను గడ్డనేసినాడు.

ఆ మొగోడు తలకాయన్నా ఎత్తలే. నిబ్బరంగా "లెక్కతో పనిబడందెవరికి రా? లెక్కతో నాక్కూడా పనింది మరి " గొణుకుంటా, పేపర్లో ఏందో పోగొట్టుకున్నెట్టు ఎతకలాడ్తాండాడు.

ముల్లుతో సెక్కి గాలి తీసిన ఊపిరి బుడ్డయింది - గుమయ్య వాలకం. మళ్ళా ఎట్ల మొదలు పెట్టాల్నో దిక్కు తెలలే. వాడు మాటల కోసం ఎతకలాడ్తా కూచ్చేంటే, పసిడెంటేమో నెల్నాల్ల కిందట జరిగిన సంగతినీ తల్చుకుంటా మనసును కొలిమిలో కాకెక్కిస్తాండాడు.

నెల్నాల్లప్పుడు ఒకసారి గుమ్మాగాని సెల్లెలు ఈ పశుల కొట్టంలోనే పనిసేస్తా కనబడింది. అది ఈ మద్దెన్నే మొగున్ని ఒద్చొచ్చింది. మొగున్ని ఒద్చొచ్చిన రంగిని పెండ్లి కాకముందు సూసినేదే అయినా అప్పట్లో కంటి కాన్లె. నపర నపరగా నలికిరాల ఉన్నింది. పెండ్లయి రొండేండ్లు మొగున్తో కాపురం జేసి, వాని పుట్టి ఎట్లో ముంచి పుట్టింటికి జేర్న్యాది. ఆడ ఏం దిన్న్యాదో, వాళ్ళేం బెట్నోరోగానీ - గుగ్గులు బెట్టి మేపిన గుర్రమాల తయారయి వొచ్చింది. ఊర్లో కొస్తానే రంగిది ఏం రంగం తెరిసిందో, వూర్లో వొయిసి నాకొడుకులంతా దాని కోసమే పడి సావబట్రి. అయితే ఇదేమో సాల్లోళ్ళ రాంసెంద్రం కాడ మటుకే గజ్జకట్టి, గాజుల సప్పిడి సేస్తాందని ఊర్లో పుకారు. పుకారేంలే ! - నిప్పులేందే పొగొస్తాదా? నిప్పు గూడా ఉంది.

రాంసెంద్రం ఎంత మటుకో వూర్లో అందరికీ తెల్సు. కాల్తో తన్నినా కాలి మన్ను మెల్లగ తుడ్సుకొని పొయ్యేరకం. రాంసెంద్రం అంత మెతక కాబట్టే వూర్లో అందరూ రంగెనేకాల బడినార్రు "రాంసెంద్రం కన్నా తీసిపోయిన్నా కొడకలమా!" అని.

అసలే రసికుడు - మరి, ఇయన్నీ తనకు తెలకుండా ఉంటాయా? తెల్సినయ్. ఏదో పనికని పిల్లంపి మనిసిని జూసినాడు. నిజమే. పెండ్లిగాక ముందు రంగికి ఇప్పటి రంగికి పోలికే లేదు. కంటికానింది. పట్టి సూడొచ్చులే అనుకున్న్యాడు.

అనుకోకుండా ఆ రోజు రంగి తమ పశుల కొట్టంలో కసువూడుస్తా కన్పడింది. మామూలుగా ఈ పన్లు అంకమ్మ సేస్తాంటాది. దానికేమన్నా రోగమొచ్చిం దేమో! ఇదొచ్చినాది. ఇంట్లో తన పెండ్లాం కూడా లేదు.

రసికుడు - నలభైయేండ్ల పసిడెంటు, ఒంటరిదాన్ని - ఇరవైయేండ్ల రంగిని జూస్తా ఊరికే ఎట్లుంటాడు?

"అబ్బ! ఏం బిర్రెక్కుండావే. యాన్నే గాని సల్లులేదు!" అంటా రంగి జబ్బ పట్టుకున్న్యాడు. అది పురుగు నిదిలిచ్చినట్టు యిదిలిచ్చుకొని, ! ఊడుస్తాండే పొరక గాడిపాటన పారెక్కి అదే పోతపోయె.

ఇట్లాంటి 'సిన్నతనం' పసిడెంటుకు ఎప్పుడూ జరగలే. అంతగా ఒప్పితం ల్యాకపోతే, వొంగినట్టే వొంగి మాటలు జెప్పి జారుకోవాల. ఈ రంగిది ఏమను కుంటాంది? మాదిగ లంజ గాంగ సరిపాయె. దీనెమ్మ!

ఏమన్నా అందామంటే కాలం మారిపోయింది. మాదిగదాన్ని గూడా "ఎంగటమ్మా!" అనాల్సిన కాలమొచ్చింది. ఇప్పుడేమనడానికీ ల్యాకపాయె. కాలం కల్సొచ్చినప్పుడు సెప్పుకిందేసి నల్చాల.

ఆడికీ ఉండబట్లేక గుమ్మాగాడ్ని పిల్లంపి "ఏరా! నీ సెల్లెలికి మాయట్లాటోళ్ళు కండ్లల్లో బడ్తాన్నెట్టు లేదు. రొంత దండిచ్చికో. ఆ రాంసెంద్రం గాడూ, ఇదీ ఊర్లో వుందామనుకుంటాండారా? లేదా?" అన్న్యాడు.

దానికి వాడేమనాల? "సెప్తాలే బ్బా!" అనెన్నా అనక పాయె. పైగా కట్టిరక్కుండా పాము సావకుండా "ఏమోలే బ్బా! అది ఒప్పినోని కాడికది పోతాంది. మనం దండిచ్చడానికి, దాన్ని నేనేమన్నా సాకుతండానా? సంతరిస్తుండానా? దాని బతుకది బతుకుతాంది. ఎట్టన్నా బోనీలే" అంటాడు తెలివిగా, అంటే - ఎదురుగా తిరగబడకున్న్యా, ఎనికి మల్లుగా తిరగ బన్నెట్టే. ఇంగ రొంత జాస్తిగా ఏమన్నా అంటే ఎదురుగానే తిరగబట్టాడు.

ఒకప్పుడావూళ్ళో దెయ్యాలు తారట్లాడేవి. పట్ట పగలు హత్యలు చేసి పట్టుబడకుండా కట్టుగావుండే జనమని ఉద్యోగులు ఆ మారుమూల గ్రామానికి ఒంటరిగా వెళ్ళడానికి జంకేవారు. నేడా వూరు ప్రభుత్వోద్యోగుల ముద్దుబిడ్డయి కూర్చుంది. ఉద్యోగులు రాత్రింబవళ్ళు జీపులమీద, కార్ల మీదా ఆ గ్రామానికి వచ్చిపోతూ అభివృద్ధి పథకాలలో ఏదైనా ఆ గ్రామానికి వచ్చాకే తక్కిన వాటి సంగతి ఆలోచిస్తారు."

అలా అని ఏడుస్తారేగాని అందుకెంత యజ్ఞం జరిగిందో, జరుగుతుందో చూడరు.

కాళీపట్నం రామారావు - యజ్ఞం


అందుకే అప్పటికి తనేమీ అన్లేక పాయె.

ఇపుడదెంతా గుర్తొస్తాంది. మనసు కొలిమిలో ఎసినట్లు కాకెక్కింది. అందకయే గుమ్మాగాడ్ని అంతట్తోనే ఇడ్సిపెట్టదల్చుకోలే.

వాని ఆశలకు పాణం బోసినాడు "ఎంత కావాలా?" అని దీర్ఘం తీసి.

గుమ్మయ్యకు పోయిందనుకున్నే పాణం పోలేదన్పిచ్చింది "ఒక ఎయి కావాల బ్బా!"

పసిడెంటుకు అచ్చెరువైంది. " వెయ్యా? కొంపదీసి రూపాయలేనా? యర్రగుంట్లకు పోయి బ్యాంకును కొడ్దం పా. నా క్కాడా అక్కరుంది". అంటా సెతురు బలికినాడు.




గుక్కెడు నీళ్లు గొంతు దిగుతానే మళ్ళా పాణం బోయినట్లయింది గుమ్మయ్యకు.

అయితే పసిడెంటు పాణం బోని చ్చేటకలేదు "వీంటికిరా అంత లెక్క" పేపరు మడ్సి పక్కన బెడ్తా అడిగినాడు.

"పిల్లోన్ని ఆరోతరగతిలో సేర్పి య్యాల బ్బా! వానికి బుక్కులకు, గుడ్డలకు - వాడు ప్యాట్నుంచి రానూ పోనూ పాత సైకలొకటి కొన్నాల. ల్యాకుంటే నువ్వే ఎట్టనోకట్ట వాన్ని గవుర్మెంటు ఆస్టల్లో సేర్పిచ్చినావంటే, ప్యాట్లోనే ఉంటాడు".

మళ్ళా సెప్పడానికి సందిస్తాడో లేదోనని ఏకరువు బెట్టినాడు.

గుమ్మయ్య కొడుకు సదువు సంగతెత్తుతానే, పసిడెంటుకు రామనాదం మతికొచ్చినాడు. అంటే - రామనాదమయ వారు సెప్పనేది మతి కొచ్చింది. "గుమ్మాగాని కొడుక్కు ఏం తెలివి తేటలయ్యా! ఇట్టాటి పిల్లోన్ని నేను పన్జేసిన కాడ యాడా జూడలె. ఒక పద్దెం మనం నోటితో సెప్పి, తిరిగి సెప్పమంటే సెప్తాడు. లెక్కలు గూడా అట్నే జేస్తాడు. వాడు పెద్దయితే కంప్యూట రయితాడు". అంటా పొగిడినాడు. సదివిస్తే 'అంబేద్క'రో ఏందో అయితాడని గూడా సెప్పినాడు. ఆ మాటలు మతికొచ్చినయ్.

అప్పుడికే కాకెక్కి ఉగ్గబట్కోండే మనసు మింద మూకట తెర్సినాడు. వొడాలు రాకుండానే ఉరుములు మెరుపులొచ్చినట్టు, ఉన్నెట్టుండి మొకం మాడ్సుకుంటా తిట్టను దిరుక్కున్న్యాడు.

"లంజ కొడకల్లారా! అక్కర బన్నెప్పుడైతే మేం కానొస్తం. మీకు పనులు జేసి పెట్టడానికైతే మేం కానొస్తం. మీరు పలికేదీ, పండుకుండేది మటుకు ఆ రాంసెంద్రంగానట్లాటోళ్ళ కాడ. ఆడికె బోయి నాక ఈడికేంటి కొచ్చినవ్ రా? నీయమ్మ ముల్లేమన్నా ఉంటే తీసక పోదమనొచ్చినావ్? యా పొద్దు పెట్టి పోయినవ్ రా? పోయి ఇపుడా రాంసెంద్రం గాన్నడుగుపో - ఏమన్నా ఇస్తాడేమొ సూస్తం? రోంతన్నా కనుక్కోని బతకాల్రా!

మీ బతుకులకు అంతో ఇంతో సాయం జేసేవాన్నీ, లెక్కలో పక్కలో ఇచ్చి ఆదుకుండే వాన్నీ - నేను నీ సెల్లెలు సెయి బట్టుకుంటే తప్పయింది? నీ సెల్లెలు పత్తిత్తన్నా అయితే అదొక లెక్క. అది సేస్తాండేదే లంజరిక మయినపుడు, నేను పట్టుకోడంలో తప్పేందిరా? నీ పెండ్లాం సెప్పు - నీతైనేదే. మరి దాన్ని యాపొద్దన్నా ఏమన్నా అన్నేనా?

అహా ........ అట్టాటియన్నీ తెల్సేది ల్యా! ఎవరెంత మటుకో కనుక్కోకుండా వూప ముల్లుల మాదిరి తీసి పారెక్కడ మొకటీ తెల్సు.

నీ సెల్లెలు కాంచన మాలో, సావిత్రో మరి? నువ్వేమో గాంధీ మాత్మ నివి. ఎవరి సొతంత్రం వాళ్ళదని సదువుల్ సెబ్తివి. మరి ఇప్పుడు ఈడ ఏవర్నుందని నాకడానికొచ్చినవ్ రా! ముండ నాకొడకా!

పురుగునిదిలిచ్చినట్టు ఇదిలిచ్చే టప్పుడూ, సదువుల్ జెప్పేటప్పుడూ మీకు తెలక పాయెనా? - అక్కర పడ్తాదని". ఆక్రోశం తగ్గిచ్చుకోడానికి నిలబెట్నెడు.

పసిడెంటు రోంత నిలబెట్టేలక, ఆ సందు సూస్కొని గుమ్మాగాడు -"దానికి తెల్దు లేబ్బా!" అన్న్యాడు నసుగుతా - అంతకన్నా ఏమనాల్నో తెలక.

"అః....... దానికి తెల్దురా. తెలకనే వూర్లో మొగోళ్ళందరికీ ఉచ్చులు దాపుతాంది. దానికి తెలకపోతే, తెల్పి నువ్వేం జేసినవ్ ........... అయినా నాకు తెలకడుగుతా! ఇప్పుడు నీ కొడుకును సదివియ్యకుంటే దేశం కొల్లబోతాదేంరా?

ఏందో సామెత జెప్పినట్టు మొదటి దేవునికి ల్యాక ఎవన్దో కురుస్తాంటే, అనంతరాయులకు తెప్పతిన్నాల కావల్సొచ్చిందంట. తెడ్డిసిరేస్తే పొయి కాడికి పోని బతుకునీది. అట్టాడ్డి, నీ కొడుక్కు సదువులేంటికిరా ? వాన్ని అంబేద్కర్ను సేసి, దేశాన్ని ఉద్ధరిస్తా

మనా? ఎచ్చుల్లంజా కొడకా! ఎచ్చులకు బోకుండా ముందు మర్యాదగా నాకు కట్టాల్సిన బాకీ కట్టు. ఇప్పుటికే వెయి దాటింది. ఎన్నాళ్ళ నుంచో సెప్తాండ గదరా - ఇంట్లో పసల పిల్లోడు ల్యాక శానా ఇబ్బందిగా వుంది. నీ కొడుకును జీతానికి పెట్రా,యాటా మూడు వేలిస్తానని. సెప్తాంటే - నీ సెవు కెక్కదు. మద మెక్కిన్నా కొడకలకు మంచి మాటలు యాడెక్కుతయ్. సెప్తాండే కొద్దీ అవులయగా ఉన్నెట్టుంది. మర్యాదగా నీ యింట్లో వుండే గొర్రె పిల్లల్ను రొంటెను తెచ్చి ఇంటి కాడ కట్టేయ్. సగం లెక్క కన్నా సెల్లు బెట్టుకుంట". అని, సెప్పడమయి పోయిందన్నెట్టు, తిరిగి పేపరు సేతికి తీసుకొని యిప్పి పేపర్లోకి మొకం పెట్టుకున్నాడు.

గుమ్మయ్య అంతసేపూ నేల మింద గీతలు గీస్తాకూచ్చున్నాడు. పసిడెంటు సదవడమయితానే గీతలు గీయడం సాలిచ్చి "బాకీలు కట్టకుండ ఏంటి కుంటం బ్బా? కట్ట కుంటే అయ్యేమన్నా పొయ్యేటియా?" అన్నాడు.

"కట్టకుంటే పొయ్యేటియా? అనడంలోనే మీకుండే పొగురు కానొస్తాందిరా. పోక ఏం జేచ్చయ్? మిమ్మల్ను తిట్టి కొట్టి లెక్కలు రాబటుకుండేందుకుందా? అసలుమిమ్మలు 'ఒరేయ్' అని పిల్చడానిక్కూడా బయపడాల్సిన కాలమొచ్చింది గదరా, లంజ కొడకల్లారా! మీకు లెక్కలిచ్చి, మళ్ళ నేనే దేవునికి మొక్కుబడి కట్టుకోవాల్రా. అయన్నీ ఏంటిగ్గానీ ముందు నా లెక్క తెంచునాయనా! ఏమన్న ఉంటే మళ్ళ మాట్టాడ్డం" అంటా ఇంకా మాట్టాడేందుకు సందియ్యకుండా పేపరు తీసుకొని ఇంట్లోకి పొయ్నాడు.

గుమ్మయ్యకేం జేయాల్నో దిక్కుతెలలే. రొంతన్నా నీడుంటాదని తాటిసెట్టు కిందికి బోతే, బట్టనెత్తిమింద తాటికాయ పడినట్టయింది.

పసిడెంటు లేసి ఉన్నపళంగా తాటికాయ నెత్తినేసి పోయాలక, ఆయప్ప మింద మండుకొచ్చింది. అయితే ఆయప్పమింద కోపం - సేతగాని కోపం. అందకయే ఆలోసించే కొద్దీ పసిడెంటడిగిన దాంట్లో తప్పు లేదేమో! అనిపిచ్చడం మొదలయింది.

'నిజవే ఆ రంగి - తన సెల్లెల్లంజ ముండ ఆయప్పను అంత ఈనమానంగా ఇదిలిచ్చకుండా ఉండాల్సింది. అది గొప్ప పత్తిత్తాల పోజు గొట్టిందేమో! ఈయప్పకు సిన్నతనమయింది. ఏదో వాటంగా మాటలు జెప్పి జార్పిచ్చు కోన్నింటె పోకపోయిందీ! థూ! ఇవరం లేని లంజ ముండ'- ఈ మాదిరి అనుకుండేలక కోపం రంగి మిందికి మళ్ళింది.

నేను కూడా ఆ పొద్దు ఆ మాట అనకుండా ఉన్నింటే బాగుండు - అని గూడా అనుకున్నాడు. తన మింద గూడా కోపమొచ్చింది.

ఆకరుకు అన్ని రకాల కోపాలు పెండ్లాం మిందికి తిరిగినయ్ -'దానెమ్మ! ఆ లంజతోనే ఇప్పుడీ సావొచ్చింది. కొడుకును గవున్నేర్ను సేస్తామనేమో పోరు పెట్టుకొని, మనిసిని నిమ్మళంగా ఉన్నియ్యక ఆయప్ప కాడికి తరిమింది. ఆ పెద్దోల్ల సిత్తం ఒకసారున్నెట్టు ఒకసారుండదు. పొద్దన్నే ఎవురి మొకం జూసినానో, ఆయప్ప పాతయన్నీ తోగి, ముందు పాతప్పు కట్టమని తెగేసె. ఈ సిత్తారి లంజ సేసిన పనికి ఇపుడు యీ యేట్లో దుంకాల". అనుకొని బెసబెసా ఇంటిదిక్కు అడుగు లేసినాడు.

దావలో సారాయంగడి సూస్తానే జేబులో సెయి పెట్టి సూస్తే, పదిరూపాయలు తగిలింది. సారాయి పత్తేగాని ఆ పెండ్లాన్ని వొంచు కోలేననుకున్నాడు. పది రూపాయల సారాయి కడుపులోపడింది.

ఇంటి కాడికి పోతానే - మొగునికి అదవ సిక్కినేది - పెండ్లాం, ఇంట్లోనే ఉన్నింది. పోడం పోడంతోనే పెండ్లామింద లేసినాడు. "నీయమ్మ! సింపిరి లంజా! నీకూ, నీ కొడుక్కూ కలకటేరు ద్దొగాలు గావాలని, సదివిచ్చడానికి నన్నా పసిడెంటికి తోల్తావ్? ఆ పెద్ద మడిసి నన్ను నానాక మాటలంటాడు? నోర్మూసుకుని మన బతుకు మనం బతుకుతే ఈ మాటలు పడాల్సిన కర్మ నా కేంటి కొస్తాదే! లంజా! నీతోనే ఇంత అధవ నా కొడుకునయినా. ఇప్పుడు పాతప్పు కట్టమన్నాడు. పోయి మీ యమ్మ మిండగాన్నడిగి తేపోయే" అంటా దాని కొప్పు పట్టుకో బోయినాడు.

వాడు గెలివిలో ఉన్నెప్పుడే, అది - వాన్ని వగుడాకాల ఊపిపారేస్తాది. ఇంగ సారాయి తాగొచ్చినప్పుడు వాడంటే దానికి లెక్కా!జమా! వాడు లంజా అంటే ఇది లప్కా అంటాది. వాడు ఒసేయ్ అంటే

*న్యాయం దొరకలేదని యీ మండపంలోంచి అడుగు బయటపడ్డనాడు యీ మండపము కూల్చేస్తాం అన్నారు. నానుంచి మాత్రం ఎన్నడూ ఆ పని జరగదు.*

*నిజమే! నిన్న మొన్నటి వరకూ - అరగంట క్రితం తమరామాట అనేవరకూ కూడా - తప్పుదారి వస్తే కోర్టుకు వెళ్ళాలనే ఉద్దేశం నాకు లోపల వుండేది. కాని ఎప్పుడైతే తమరా మాట శలవిచ్చారో అప్పుడా వుద్దేశం పూర్తిగా విడిచి పెట్టుకున్నాను.*

*తిండికి లేకపోతే - నేనూ, నా మనవలూ, నా కూతురూ పస్తులుండి మాడి చావనైనా చస్తాము. కాని యిక్కడ న్యాయం దొరకలేదని మిమ్ము నెపపెట్టం. పది కాలాలపాటు యీ న్యాయమండపం వర్ధిల్లి నాకూ నా మనవలకూ కాకపోయినా, తక్కిన వారికైనా యిక్కడ న్యాయమన్నది దొరకడమే నా కోరిక.*


కాళీపట్నం రామారావు - యజ్ఞం

ఇది ఒరేయ్ అంటాది. వాడు ముల్లు బర్రతో అట్టంటే, ఇది రోకలి బడెతో ఇట్టంటాది.

మొగ పుట్టక పుట్నెందుకు ఆ మాత్తర మన్నా సెలరేగాలని వాడు సెర్రేగుతాడు. వాడు సెర్రేగే కొద్దీ ఇది పేర్రెగుతాది. ఇది పేర్రేగే కొద్దీ వాడు సెర్రేగి పోతాడు. కైపు కేలెం జాస్సెయినపుడో, కైపు దిగిపోయినపుడో వాడే తగ్గి నోర్మూసుకుని పండుకుంటాడు. అయితే ఆ పొద్దు అట్ల జరగలే. వానికి పసిడెంటు అన్నేమాటలకు గుండె బగ్గుమంటాంది. దానికి తోడు సారాయి మంటలు కూడా తోడై, మనసు ఆ మంటల్లో పడి పాఘాల సుట్టలు సుట్టక పోతాంది. అది బరిచ్చడం సేతగాక, అన్నెటూకూ ఇదే కారణమని పెండ్లామింద పన్న్యాడు.

సూస్తాంటే, ఆ మొగోడు ఇద్దరాడోళ్ళను కాల్లతో, సేతల్తో ఇసిరి తంతాండాడు. ఆ రభసలోనే పసిడెంటు అన్నే మాటలు సెప్తావుండాడు, మళ్ళా ఇద్దర్నీ తిడ్తాండాడు. ముగ్గురూ తిట్టుకుంటా పొల్ల్యాడ్తాండారు. ఆ పొల్ల్యాటలోనే గుమ్మయ్య సేతికి రోకలి బడె సిక్కింది. ఎవరి మిందేసీదీ తెలకుండానే, సేతికొద్దీ ఏటేసినాడు. అందుసాపులో కొచ్చిన అంకమ్మ తలకాయ పగిలింది.

"ఈని తలపండు పగలా సంపినాడ్రో" అంటా అంకమ్మ ఇరుసుకోని పడింది. గుమ్మయ్యకు కైపిడిసి - ఏం చేసినాడో తెలిసింది. రంగమ్మ వదెన్ను వొళ్ళో పండబెట్టుకొని లబోదిబోమనింది. అప్పుడందరూ గుంపైనారు.




ఇద్దరూ తిట్టుకున్నారు. కొట్టుకున్నారు. ఇంట్లోంచి ఈదిలో బన్న్యారు. వాని పంచూడి పోయింది. దాని కోక జారిపోయింది. ఇయన్నీ మామూలే గాబట్టి మాదిగిండ్లలో ఎవరూ పట్టిచ్చుకోలె. అన్నా వదెన్లు గాబట్టి రంగమ్మ నడుమ దూరింది. గుమ్మయ్య, సెల్లెలు మింది గ్గూడా లేసినాడు. "లంజా నువ్వేసేసింద"దని ఈడ్సి కొట్టినాడు.

"నేనేం జేసినరా లంజ కొడకా! నామిందికొస్సువ్!" రంగి, వాని జుట్టు పట్టుకొని ఊంచిడ్సింది. ఇద్దరాడోళ్ళూ ఆ మొగోన్ని పట్టుకొని వొంగ బీక్కావాలని

ఎవరు సెప్పినారో - ఎవరు పిల్చినారో - పసిడెంటు గారి టాక్టెరొచ్చింది.

"పట్టండి పట్టండ"ని టాక్టెర్లో కెత్తినారు.

నారిగా నువురా! - ఎంగిటీ నువురా - నడిపోడా నువురా - సన్నమ్మా నువ్వు ఇంటి కాన్నే ఉండు - అని ఒకర్నొకరు పిల్సుకుంటా, సెపుకుంటా టాక్టెరు నిండా జనమెక్కినారు. ఎవ్వరూ పిల్సకున్నే గుమ్మయ్య ఏడుపు మొకంతో టాక్టెరెక్కినాడు. వాన్ని ఎవరూ పిల్సకుండా, ఎవరూ మాట్లాడకుండా యిర్శోదిని సూసినట్టు సుస్తాంటే వానికి ఏడ్సాలనిపిస్తాంది. కొందరేమో వాన్ని తిడ్తావుండారు.

టాక్టెరు పొద్దుటూరు పెద్దాసుపత్రి కాడ నిలబడింది. ఎనకల్నే ఎప్పుడొచ్చినాడో - పసిడెంటు మోటార్ సైకెల్లో వచ్చినాడు.

ఈడ, సించి ఆరెస్తామన్నెట్టు టాక్కెర్నిండా జనమంతా ఎరివొుకా లేసుకొని ఆస్పత్రి బయట నిలబన్న్యారు. పసిడెంటు లోగాకి పోయి డాక్టెర్తో మాట్లాడినాడు.

అంకమ్మను ఆస్పత్త్రిర్లో సేర్చుకున్న్యారు. తలకాయకు సుమారుగా కుట్లు పడినయ్. మరుసనాడు మాయిడ్దాంకా ఆస్పత్రిల్లోనే ఉండాలన్నారు. ఆడ కర్సుల్కు పసిడెంటే లెక్కిచ్చినాడు. పొద్దన పాత అప్పుగూడా కట్టమన్నేమనిసి,అడక్కుండానె అక్కర్లో ఆదుకుంటాంటే "పసిడెంటు మంచోడే" అన్పిచ్చింది.

అంకమ్మకు తోడుగా ఒక ముసిల్దాన్ని పెట్టి మళ్ళా అందరూ టాక్టెరెక్కినారు.

* * * * * * *

ఆ రేత్తిరి గుమ్మయ్యకు వాని కొడుకు సీనూకు, రంగమ్మే సంగటి దెచ్చి పెట్టింది. సంగట్దిని గుమ్మయ్య పసిడింటికాడికి పొయ్‌నాడు. వాని కోసమే సూపెట్టుకోన్నెట్టు "రారా! గుమ్మా! పిల్లంపెల్దాంక రావేమో అనుకున్నె" అంటా నగినాడు.

"ఏంటికి ఎత్తగొడ్తవ్ లేబ్బా! యేందో ఎప్పుడో తెలక మాట జారింటం. అంత మాత్తరాన మిమ్మల్ను కాదని మేం బోతామా? మమ్మల్ను మీరిడ్సి పెడ్తారా?" అంటా గుమ్మాగాడు ఒద్దెగ్గా కింద కూచ్చున్న్యాడు.

సేతగాని తనం వాని మాటల్లో సెప్పకనే బయట పడ్తాంది. ఏం జేసుకొలేమనేది. వాని నడతలో దాగకనే తెలుస్తాంది.

"రేయ్! పొద్దన ఆస్పత్తిరి కాడ

ఐదునూళ్ళు కర్సయినయ్."

"అట్నే కానీ లేబ్బా! అది గూడా కాయితం రాసుకో. ఇస్పాలే!"

పసిడెంటు దానికి కాదన్లే. రొండు చెణాలున్నాంక అన్నాడు.

"రేయ్! ఇప్పుటి కన్నా కొంత సెవుకెక్కిచ్చుకోరా! ఎచ్చులకు పోయి ఆ ఉండే రొండు గొర్రెలూ, గుడిసే గూడా పోగొట్టుకుంటావ్".

అయప్ప సెప్పడంలో మంచితనమే కానస్పాంది. ఉండేటియి పోగొట్టుకోవాకమని సెప్తాండాడు.

"అందకయే వొచ్చినాబ్బా! శీను గాన్ని మీ యింట్లోనే జీతానికి పెట్టుకోండి".

గుమ్మాగాడు తలకాయొంచుకున్నాడు.

పసిడెంటు కండ్లల్లో మెరుపు మెర్సింది. ఆ మెరుపు గుమ్మాగాడు సూడలె.

గుమ్మాగాడు తలకాయొంచుకొనే "జీతమే ........ మరీ మూడు ఏలంటే ........ ఈ కాలం కొద్దీ .........." అంటా నసిగినాడు.

"సరేపోరా! ఇంగొక మూన్నాళ్ళే సిస్పాపో".

గుమ్మాగాడు మారు మాట్లాల్లె. కొంచేపు కూచ్చొని "సయిరపొద్దయితాంది. పోయొస్పాబ్బా!"

అంటాలేసినాడు.

"అంకమ్మ ఆస్పత్తిర్లో పడె నాల్రోజులు రంగి నొచ్చి పేడా, కసువూడ్చి పోతాండమను." -పసిడెంటు.

"సర్లే బ్బా!" అని గుమ్మాగాడు ముందుకడుగులేసినాడు.

"అదివొస్పాదా"? పసిడెంటు మాటల్లో అనుమానం తొంగి సూసింది.

"రాక యాడికి పోతాదిబ్బా! వస్పాదిలే! నేను పంపిస్ప" గుమ్మయ్య కరాకండితంగా పల్కినాడు. వాడు సాగిపోతాంటే యెనక నుంచి పసిడెంటు

"పొద్దెక్కల్దాంక ఉండకుండా. తెల్లార్థామున్నే రమ్మను. పిల్లోన్ని గూడా రేపుట్నుంచే పసల కాడికి రమ్మను"

"అట్నే గాని లే బ్బా!" అంటా గుమ్మయ్య ముందుకు సాగినాడు.

పసిడెంటు మొకమంతా సంబరం పులుముకున్నాడు "గుమ్మాగాని కొడుకు తరంగూడా సెప్పు కింది కొచ్చింది" ఆయప్పకు తెలకుండానే సెయ్యి మీసేల మిందికి బోయింది.

గుమ్మయ్య గుడ్లల్లో నీళ్ళు నిల్పి. ఆ అమాసె సీకట్లో దావ మూసక పోయినట్టుంది. గుడ్డోనాల తారాడ్తా పోయి మంచంలో బన్నాడు.

మాదిగిండ్ల సుట్టూరా ఉండే కంప సెట్లల్లో జీరంగులు ఉసిడ్సకుండా అరుస్పాంనే వుండాయి.